



# తమస్సు నుంచి ఉషస్సుకు

— పి. మంజుల

భర్త తోడిదే లోకమనీ, ఆనందమనీ బ్రతుకుతున్న పావని జీవన స్రవంతి హఠాత్తుగా మలినమైంది. దేవు డనుకున్న భర్త 'ఛీ' అన్నాడు. తోడుగా ఎవ్వరూ లేరనుకున్న పావనికి స్నేహితురాళ్ళే కనిపించారు. వారు ఆమెకు మానసిక ధైర్యాన్నిచ్చారా? చీకట్లోంచి వెలుగులోకి పంపించారా?



గేటు చప్పుడు విని తలెత్తి చూసింది పావని. ఎదురుగా కన్పించిన వింధ్యను చూసి "హాయ్ వింధ్యా" అంటూ ఎదురు వెళ్ళింది..

"ఏం పావనీ! పెళ్ళయ్యాక మమ్మల్ని పూర్తిగా మర్చిపోయావు. కనీసం ఉత్తరాలైనా సరిగ్గా రాయవు. ఆరు నెల లైపోయింది నిన్ను చూసి. అయినా ఊర్లోకి వచ్చి మూడు రోజులైతే మా ఇంటికైనా వచ్చావా? కనీసం ఎవరితో నైనా చెప్పి పంపితే నే నైనా వచ్చే దాన్ని కదా! నిన్న మా అన్నయ్య చెప్పే వరకు తెలియదు నువ్వు వచ్చావని" అంటూ ఇంకా ఏదో అనబోతూ ఉంటే-

"తల్లీ! అప్పుడే మొదలు పెట్టావా నీ దండకం! తప్పయిపోయింది. చెంప లేసుకుంటున్నాను. ఇక ఆపెయ్" అంది పావని.

వింధ్య గొంతు విన్న వర్ధనమ్మ వంటింట్లో నుంచి తొంగి చూస్తూ - "ఏమ్మా వింధ్యా! మీ స్నేహితురాలు లేకపోతే మా ఇంటికి రా కూడదని అనుకున్నావా, ఏమిటి? అరుణ కూడా రావడం లేదు" అంది.

"అలాంటిదేమీ లేదండీ! ఉద్యోగంలో చేరాక నాకు గర్వం పెరిగిందని మా వాళ్ళంతా అంటున్నారు. వాళ్ళ మాటలు నిజం చేయడం ఎందుకులే అని ఎలాగూ సెలవులు కదా, స్కూల్ తెరిచే వరకూ అలా, అలా బంధువు లందరి ఊర్లూ తిరిగేసి వచ్చానే" అంటూ - "ఏం పావనీ! నీ ఉద్యో గాన్వేషణ ఎంత వరకు వచ్చింది? మీవారు ఎలా ఉన్నారు? నిన్ను చూస్తేనే తెలుస్తోంది, మీ ఆయన నిన్ను బాగా చూసుకుంటారని. విశేషం లాగా కూడా ఉంది. చెప్పవే" అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది.

అప్పుడే వచ్చి, ఈ ప్రశ్నలన్నీ విన్న అరుణ "ఓసి రాక్షసీ! ఆపకుండా ప్రశ్నలన్నీ అడిగేస్తున్నావు. కనీసం దానికి జవాబు చెప్పే అవకాశం కూడా ఇవ్వకపోతే ఎలా?" అంటూ ఆయాసంగా రొప్పుతూ కూర్చుంది.

"ఏమిటే రన్నింగ్ రేస్‌లో పాల్గొన్న దానిలా అలా రొప్పుతున్నావ్" అంది పావని.

"ఏం చేయమంటావ్ చెప్పు? దీని సినిమా పిచ్చి మనకు తెలియనిది కాదుగా! పాత సినిమాలు, కొత్త సినిమాలకి బేధం లేదు. భాషా దురభిమానం అంతకంటే లేదు. హీరో లందరిని ఒకే విధంగా అభిమానించే హృదయ వైశాల్యం గలిగిన ఈ మహాతల్లి నిన్ను ఏదో ఒక సినిమాకు లాక్కెళ్ళి పోగలదని హడావుడిగా పరుగెత్తు కొచ్చాను" అని చెప్పి "అయినా నన్ను మీ ఇంటికి రమ్మని ఆఫీసుకు ఫోన్ చేసి చెప్పి, నా కోసం ఎదురు చూడకుండా వచ్చేశావేం? ఇదేమైనా బాగుందా?" అంటూ వింధ్య మీదకు గయ్‌మని లేచింది అరుణ.

ఇంతలో వర్ధనమ్మ చేగోడీలు, సున్ని ఉండలు తెచ్చిపెట్టి "తర్వాత తీరికగా పోట్లాడు కుందురు గాని, ఇవి తినండి. నేను కొంచెం సేపు నడుం వాలుస్తాను" అంటూ వెళ్ళిపోయింది.

"రండే! నా గదిలో కూర్చుని మాట్లాడు కుందాం" అంటూ లేచింది పావని.

---

**అదే..**

*పోలీస్: సార్! గజదొంగ గంగన్న పారిపోయాడు.*

*జైలర్: వెంటనే పట్టుకోండి, ముందు నా యూనిఫారం ఎక్కడ?*

*పోలీస్: అదే వేసుకొని వెళ్లాడు, సార్, అందుకే గుర్తించలేకపోయాం!*

కొరిటేల మల్లికార్జునరావు [నంద్యాల]

---

స్నేహితురాళ్ళు ఇద్దరూ పావనిని అనుసరించారు.

"ఆ...ఇంక చెప్పు పావనీ! ఇందాక నేను అడిగిన ప్రశ్నలకు జవాబులు" అంటూ మంచం మీద బాసిం పట్టు వేసుకుని కూర్చుంది వింధ్య. అరుణ కూడా ప్రక్కనే ఉన్న కుర్చీలో కూర్చుంది.

"ప్రత్యేకంగా చెప్పే దేముందే! మా వారికి నేనంటే చాలా ఇష్టం. తనకు ఉన్నంత లోనే నన్ను సుఖ పెట్టాలని చూస్తారు. ఇదుగో ఇపు డున్న ఈ పరిస్థితిలో అయితే ఇంక ఏ పనీ చేయవద్దంటారు. ప్రతి రోజూ సాయంత్రం ఎక్కడికో ఒక చోటకి తీసుకెళ్తారు. పిల్లలంటే ఆయనకు బాగా ఇష్టంలే. ఎన్నెన్ని ఊహలు చేస్తారో. ఎన్ని కలలు కంటారో! పాపలంటే ఆయనకు చాలా ఇష్టమట. అందుకు నేను పాపనే కనాలట. ఇప్పటి నుంచి ఏవేవో పేర్లు సేకరిస్తున్నారు. వాటన్నింటిలో మంచి పేరు సెలెక్టు చేసుకుందాము అంటారు." మా అత్తగారు కూడా నన్ను బాగానే చూసుకుంటారు" అంటూ సంతోషంగా చెప్పింది పావని.

ఇంతలో అరుణ - "అన్నీ బాగానే ఉన్నాయి కాని, పెళ్ళయ్యి సంవత్సరం అయినా పూర్తి అయ్యిందో, లేదో అప్పుడే పిల్ల లంటున్నావ్, ఇదేం బాగాలేదు" అంది ఆరిందలా.

"పోనీలేవే, ఈసారికి వదిలేద్దాం" అంది వింధ్య.

"ఆ... అసలు సంగతి చెప్పటం మర్చిపోయానే. నాకు ఒక ప్రయివేట్ కంపెనీలో స్టెనోగా ఉద్యోగం వచ్చింది. చేరాక సెలవు ఇస్తారో, లేదోనని అమ్మ దగ్గర ఒక వారం ఉండి వెళ్దామని వచ్చాను" అంది పావని.

"అమ్మ దొంగా! ఇంత మంచి విషయం ఇంత లేట్‌గానా చెప్పేది? ఎలాగైతేనేం, ఇప్పటికైనా గుర్తు వచ్చింది, సంతోషం. కంగ్రాట్యులేషన్స్ డియర్" అంది అరుణ.

"సరేగానీ, ముందు మాకు పార్టీ ఎప్పు డిస్తావే చెప్పు" అంది వింధ్య.

"నువ్వు ఎప్పుడు కావాలంటే, ఏది కావాలంటే అ దిస్తాను - అడుగు" అంది పావని.

"పెద్ద పెద్ద పార్టీలు ఏమీ వద్దులే. ఏదైనా సినిమాకు తీసుకుపో చాలు. ఏం అరుణా?" అంటూ అర్థింపుగా చూసింది వింధ్య - సినిమాలంటే పెద్దగా ఇష్టం చూపని అరుణ వైపు.

"నాకు తెలుసే, ఆఖరికి నువ్వు సినిమాల్లో చేరిపోవడమో, లేక ఎవరో ఒక సినిమావాడిని చేసుకోవడమో చేస్తావు" అంది అరుణ ఉడికిస్తున్నట్టుగా.

"నేను చేసుకునే సంగతి అలా ఉంచు, ముందు సినిమాకు వస్తావే, రావో చెప్పు" అంది పట్టు వదలని విక్రమార్కుడిలా వింధ్య.

"అరుణా! సరే అనవే. ముగ్గురం కలిసి సినిమా చూసి చాలా రోజులైంది" అంది పావని కూడా వింధ్యను బలపరుస్తూ.

"ఎంతయినా మనది ప్రజాస్వామ్య దేశం కదా! బలం ఎటు ఉంటే అదే అధికార పార్టీ అవుతుంది. మీ నిర్ణయాన్ని మేము ఆమోదించక తప్పదు కదా! ఏం చేద్దాం? అలాగే. వెళ్దాములే" అంది అరుణ.

సాయంత్రంవరకు ముగ్గురూ వాళ్ళ కాలేజీ అనుభూతులు, ఉద్యోగ అనుభవాలు, భవిష్యత్ కార్యక్రమాలు మాట్లాడుకుంటూ కూర్చున్నారు.


సాయంత్రం అవుతుండగా పావని వర్ధనమ్మ దగ్గరకు వచ్చి - "అమ్మా! ముగ్గురం సినిమాకు వెళ్ళా లనుకుంటున్నామే, కొంచెం త్వరగా కాఫీ పెట్టి ఇవ్వు. టై మవుతోంది" అని చెప్పి - "వింధ్యా అరుణా! త్వరగా తయారవండే. సినిమా చూడాలంటే న్యూస్ రీల్ దగ్గర నుండి చూస్తేనే గాని తృప్తిగా ఉండదు నాకు" అంటూ హడావుడి చేసింది. ముగ్గురూ రెడీ అయ్యేసరికి - "అమ్మాయ్, పావనీ! ఇదుగో కాఫీ. ఇక మీదే ఆలస్యం". అంటూ కేక వేసింది వర్ధనమ్మ.

ముగ్గురూ గబ గబా కాఫీ తాగి, చెప్పు లేసుకుని, వానిటీ బాగ్స్ తీసుకుని బయలుదేరారు.

నెమ్మదిగా నడుస్తోన్న పావనిని చూసి - "త్వరగా నడవవే, న్యూస్ రీల్ దగ్గరనుండి చూడా లంటావ్, పెళ్ళి కెళ్తున్నట్లు నడిస్తే ఇంటర్‌వెల్ అయిపోతుం దక్కడ. పైగా మధ్యలో మా ఇంట్లో కూడా చెప్పి రావాలి" అంటూ తొందరపెట్టింది వింధ్య. మధ్య దారిలో వింధ్య తమ ఇంట్లోకి తొంగిచూసి - "అమ్మోయ్! నేను, అరుణ, పావని సినిమా కెళ్తున్నాం. అరుణ వా ళ్ళింట్లో చెప్పలేదు. అన్నయ్యను వెళ్ళి చెప్పి రమ్మని చెప్పు" అంటూ కేకేసి చెప్పి సినిమాకు బయలుదేరారు ముగ్గురూ.

** ** **

సినిమా చూసిన పిమ్మట ఆ కథ గురించి మాట్లాడుకుంటూ వస్తున్నారు. మధ్య దారిలో అరుణ, వింధ్య ఎవ రిళ్ళకు వాళ్ళు



వెళ్ళిపోయారు. సినిమాలో హీరో, హీరోయిన్ల ముచ్చటైన దాంపత్యం, హీరో చిలిపి చేష్టలు చూసి భర్త గుర్తుకు రాగా నవ్వుకుంటూ నడుస్తూ ఉంది పావని.

హఠాత్తుగా కరెంటు పోయేసరికి నడక వేగం పెంచింది. చుట్టూ చూస్తే దరిదాపుల్లో ఎవరూ లేరు. ఎవరో ఇద్దరు, ముగ్గురు మగవాళ్ళు మాత్రం వెనక వస్తున్నట్లుగా ఉంది. చీకట్లో సరిగ్గా కనిపించడం లేదు. ఒంటరిగా ఉన్నానని అనుకునేసరికి పావనికి భయం పెరిగిపోయింది. అడుగులు తడబడుతుండగా మరింత గబ గబా నడవసాగింది. అంతవరకు వెనక వస్తున్న ఆ వ్యక్తులు కరెంటు పోవడంతో అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. పావని నోటిని గట్టిగా మూసేసి కొంచెం దూరంలో ఉన్న చెట్ల చాటుకు తీసుకుపోయారు.

"ఆ దుర్మార్గుల కామాగ్నికి తన జీవితాన్ని ఆహుతి చేయవద్దని కనిపించని దేవుళ్ళను వేడుకుంది. గట్టిగా అరిస్తే ఎవరైనా సహాయం చేస్తా రనుకున్నా తన నోటినిండా కుక్కిన గుడ్డలవలన నోటినుంచి మాట రావడం లేదు. ఏమీ చేయలేని తన నిస్సహాయతకు చింతిస్తూ, ఆ కామాంధుల బారినుండి తప్పించుకునే దారి లేక, తన జీవితానికి పట్టిన దుర్గతిని తలచుకుని చిగురుటాకులా కంపించిపోయింది. ఎంత పెనుగులాడినా, పోరాడినా వారి ముగ్గురి ముందు తన ఓటమిని అంగీకరించక తప్పదు" అనుకోగానే నిరాశా, నిస్పృహలు చుట్టుముట్టడంతో స్పృహ కోల్పోయింది పావని. ఆ ముగ్గురూ ఒకరి తరువాత ఒకరు తమ కామవాంఛను తీర్చుకుని స్పృహలేని స్థితిలో ఉన్న ఆ అమ్మాయిని రోడ్డు పక్కన పడేసి తమ దారిన తాము వెళ్ళిపోయారు.

** ** **


మానవత్వం మాసిపోయి రాక్షసత్వం ప్రబలిపోయి తమను కన్న తల్లి కూడా ఆడదేనని మర్చిపోయి ప్రవర్తించే ఈ మదోన్మత్తులుదయించిన భరతావని లో మాతృమూర్తిగా, జీవిత సహచారిణిగా, చిరకాల నేస్తంగా, ప్రియమైన చెల్లిగా మగవాడికి ప్రేమ నందించే స్త్రీలు నేడు అందుకుంటున్న గౌరవమర్యాద లివే.

"స్త్రీలకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం."

స్త్రీలు ఎక్కడైతే పూజింపబడుదురో, గౌరవింపబడుదురో దేవత లక్కడ ఉందురు" అనే వాక్యాలు బస్సుల్లోనూ, టి.వి.ల్లోనూ, సినిమాల్లో చూపించేందుకు మాత్రమే పనికి వస్తున్నాయి. ఆచరణలో మాత్రం శూన్యం.

* * * *

పావనికి స్పృహ వచ్చే సరికి తన ఇంట్లోనే మంచం మీద ఉంది. వాచీ చూసుకుంటే టైమ్ తొమ్మిది గంటల దగ్గర ఆగిపోయి ఉంది. ఎంత టైమ్ అయిందో కూడా తెలియదు. ఒళ్ళంతా భారంగా వచ్చివుండులాగా ఉంది. పావనికి జరిగిన సంగతులన్ని ఒక్కొక్కటిగా గుర్తు రాసాగాయి. ఎంత నిగ్రహించుకున్నా కంట నీరు ఆగడం లేదు.




"నా కాపురం గురించి ఎన్ని కలలు కన్నాను. నాకు పుట్టబోయే పాపను గురించి ఎన్నెన్ని ఊహించుకున్నాను. ఒక్క సంఘటనతో నా ఊహల ఉయ్యాల తెగిపోయింది. నా ఆశలన్నీ అడియాసలైనాయి. భగవంతుడా! ఎంతటి దుర్దశ తెచ్చి పెట్టావు తండ్రీ నాకు! ఈ అపవిత్ర శరీరాన్ని పాప పంకిలమైన ఈ తనువును మళ్ళీ నా భర్త కెలా అందించగలను? నన్ను ప్రాణప్రదంగా ప్రేమించే నా భర్తకు ముఖ మెలా చూపించగలను? నా కడుపులో ప్రాణం పోసుకుంటున్న బిడ్డకు ఈ కళంకిత జీవితాన్ని గురించి ఏమని చెప్పగలను? అసలు ఆయన నన్ను చేరదీస్తారా?

ఇంతకు ముందులాగా "పావని! నీవే నా లోకం. నా ప్రాణం" అని అంటారా? నా బిడ్డకు తండ్రిగా కలకాలం నాకు తోడుగా నిలబడతారా? ఏమో? ఒక వేళ ఆయన కా దంటే ఎలా బ్రతకాలి? ఈ సంఘంలో నాకు, నా బిడ్డకు స్థానం ఉంటుందా? నాకు జరిగిన ఈ అన్యాయానికి నా పాపను కూడా బలి చెయ్యాల్సిందేనా? ఎలాంటి విపత్కర పరిస్థితిలో పడేశావు, తండ్రీ! ఈ బిడ్డే లేకుంటే నా జీవితాన్ని ఎలాగోలా కడతేర్చుకునేదాన్ని. నా కాళ్ళకు ప్రతిబంధకంగా బిడ్డను నా కిచ్చి చావటానికి కూడా మనసు రానివ్వకుండా చేసి వినోదాన్ని తిలకిస్తున్నావు. భగవంతుడా! ఏం పాపం చేశానని నా కీ శిక్ష విధించావు? నేను చేసిన పూజలకు ఇదేనా తగిన ప్రతిఫలం? నిన్ను నమ్మిన వారిని ఇలా క్షోభ పెట్టడం నీకు న్యాయమేనా, తండ్రీ? అందరూ నీ సృష్టే, అందరూ నీ బిడ్డలే అంటారే. నీ పిల్లలను నీవే ఇలా హింసించడానికి నీకు మన సెలా ఒప్పిం దయ్యా? సుఖంగా కాపురం చేసుకుంటూ, ఆనందంగా ఉన్న కన్న బిడ్డలను చూసి ఏ తండ్రైనా ఆనందిస్తాడు తప్ప ఇలా జీవితంతో ఆడుకోడు. నా భర్తతో హాయిగా జీవితాన్ని సాగిస్తున్న నన్ను ఎందు కిలా చిన్నాభిన్నం చేశావు? నీ కంత కోపమే ఉండి నన్ను శిక్షించాలనుకుంటే ఒకే సారి నా ప్రాణాలు తీసుకుపోరాదా? ఇలా నా మానం తీసి, నా బ్రతుకును బజారుపాలు చేయడ మెందుకయ్యా?" అంటూ పరిపరి విధాలా విలపించింది.

"నిన్ను నమ్ముకున్న వాళ్ళను నట్టేట ముంచే నువ్వు దేవుడివా? కానే కాదు. నిజంగా నువ్వు దేవుడివే అయితే నా జీవితాన్ని ఇలా అపహాస్యం పాలు చేసే వాడివా? నువ్వొక బండ రాయివి. నీకు చేసే పూజలన్నీ వ్యర్థం. అసలు నీకు కరుణ, జాలి అనేవి ఉన్నాయా? అవునులే నువ్వు పాషాణానివి కదా! నీకు మమత, అనురాగం ఇలాంటివేం తెలుస్తాయి. నీకు హృదయ మనేది ఉంటే కదా ప్రేమ, ఆప్యాయత తెలియడానికి. ఈ అనుబంధాల గురించి తెలిసిన వాడివే అయితే ఇలా జీవితాలను నాశనం చేసి ఆనందించవు" అంటూ కనిపించని ఆ దేవుడిని నిందించింది.

భర్తతో కలిసి నిండు నూరేళ్ళు బ్రతకాలని ఉంది ఒక వైపు. కాని మైలపడ్డ శరీరాన్ని మళ్ళీ భర్తకు అర్పించేందుకు సిద్ధపడటం పాపమని, ఆ ఆలోచనే తప్పని మనసు హెచ్చరిస్తోంది ఇంకో వైపు. పాపను కనాలని, మాతృత్వపు కోర్కెలన్నీ తీర్చుకోవాలనీ, తమ ప్రేమ ఫలాన్ని అక్కున చేర్చుకుని లాలించాలని ఉంది. కాని ఈ సంఘం బ్రతకనిస్తుందో, లేదో అని భయం. కల్లోలితమైన మనసుతో, ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోతోంది పావనికి. అయినా ఆలోచనలు ఎంతకూ ధారికి రావడం లేదు.

"చావాలని నిర్ణయించుకుంటే ఏ బాధా లేదు. కాని నాకు బ్రతకాలని ఉంది. బ్రతకాలంటే నా



భర్త నాకు అండదండగా నిలబడతాడా? తోడుగా ఉండి ధైర్యం చెప్తాడా? ఒక వేళ అతను కాదంటే అమ్మా నాన్న అయినా చేయూత నిస్తారా?" అనుకుంటూ ఉండగా అప్పుడు గుర్తు వచ్చింది పావనికి. "అమ్మా నాన్న ఎలా ఉన్నారో? ఈ పరిస్థితికి ఎంతగా కుమిలిపోతున్నారో! ఒక్కగా నొక్క కూతురని గారాభంగా పెంచినందుకు వాళ్ళ పరువు మంట గలిపాను. నలుగురూ నవ్వే పరిస్థితికి దిగజార్చాను. కన్న వాళ్ళ మర్యాదను మంట కలిపి, వాళ్ళ బ్రతుకులు బజారు కెక్కించిన ఈ బ్రతుకు బ్రతికితే నేమి? చస్తే నేమి? ఎవరి నుద్ధరించాలి బ్రతికి. అందరినీ బాధ పెడుతూ బ్రతికే కంటే చావే నయం." అనుకుంటూ అంతవరకు డోలాయమాన స్థితిలో ఊగిసలాడిన పావని ఒక నిర్ణయానికి వచ్చిన దానిలా లేచి నిలబడింది. జ్వరంతో తూలుతోంది. నడిచేందుకు కూడా శక్తి లేక గోడ ఆసరాగా చేసుకుని మెల్లగా నడిచి వచ్చి హాలులోకి తొంగి చూసింది.

గోడ కు అనుకుని శూన్యంలోకి చూస్తూ కూర్చుని ఉంది వర్ధనమ్మ. రా త్రంతా ఏడ్చినందుకు గుర్తుగా ఆమె ముఖమంతా వాచిపోయి ఉంది. ఆ ప్రక్కనే ఈజీ ఛైయిర్‌లో కూర్చున్న తండ్రిని చూస్తే ఒక్క రోజుకే పద్ధి లంఖణాలు చేసిన వాడిలా డీలా పడిపోయి, భావరహితమైన చూపులతో నిస్తేజంగా కూర్చుని ఉన్నారు. వాళ్ళను ఆ స్థితిలో చూసిన పావనికి దుఃఖం పొంగిపొర్లింది. నిలబడేందుకు శక్తి లేక తలుపు ఆసరా చేసుకుని క్రింద కూర్చుని వెక్కి వెక్కి ఏడవ సాగింది.

తలుపు చప్పుడుకు వెనక్కు తిరిగి చూసిన వర్ధనమ్మ రాఘవయ్యలు కన్నకూతురిని ఆ స్థితిలో చూడవలసి వచ్చిన తమ దుస్థితికి కుమిలిపోతూ లేచి వచ్చారు గబగబా. ఆ తల్లిదండ్రులు తమ చిట్టి తల్లి దీనావస్థ చూసి ఎలా ఓదార్చాలో తెలియక తల్లడిల్లిపోతున్నారు. సంఘంలో ఎలా తలెత్తుకు తిరగాలో తెలియక వ్యధ చెందుతున్నారు. అల్లుడు వస్తే ఏమని సమాధానం చెప్పాలో తెలియక వ్యాకుల పడుతున్నారు. ఒక్కగా నొక్క కూతురి నిండు నూరేళ్ళ జీవితం అభానుపాలు చేసిన ఆ దేవుని



## ఆశయం

"ఈ పుస్తకం చదివితే మీ ఆశయం సగం నెరవేరుతుందండి" - పుస్తకాన్ని అందిస్తూ చెప్పాడు సేల్స్‌మెన్.

"అయితే రెం డివ్వండి" అమాయకంగా అడిగాడు పామన్రావు.

అన్వేషి [హైదరాబాదు]

నిర్దయకు వగచి పోతున్నారు. ఇద్దరూ పావని చెరొక చెయ్యి పట్టి లేపారు.

"మీ జీవితాలకు సుఖశాంతులు దూరం చేసి, మీ పరువు బజారు కెక్కించి, మర్యాద మంట గలిపిన ఈ కూతురి మీద ఇంకా అభిమానం చూపిస్తున్నారా, నాన్నా!" అంటూ భోరున ఏడ్చింది.

"అలా అనకమ్మా! అల్లారు ముద్దుగా పెంచుకున్న నీ జీవితం ఇలా అయ్యిందనే తల్లీ మా బాధ. మా దేముంది. సగానికి పైగా జీవితం గడిచిపోయింది. ఇప్పు డిప్పుడే జీవితంలోకి అడుగుపెట్టిన నీ గురించే నమ్మా మా చింత. మా పరువేదో పోయిందని బాధ పడకమ్మా! ఇందులో నీ తప్పేముంది తల్లీ! అంతా మన ఖర్మ. విధిని ఎవ్వరూ తప్పించ లేరు. నువ్వేమీ ఆలోచించక పడుకోమ్మా" అంటూ బుజ్జగించాడు.

"అమ్మా! ఈ అవమానం దిగమింగి లోకుల మాటలు భరిస్తూ బ్రతక లే నమ్మా! నా భర్తకు ఇక నా ముఖం ఎలా చూపించను? నేను బ్రతికి ఎవరి నుద్ధరించాలి. నేను చచ్చిపోతా"నంటూ తల్లి భుజం మీద వాలిపోయి వెక్కి వెక్కి ఏడవ సాగింది.

ఇ దంతా చూసిన వర్ధనమ్మ భయపడిపోయి - "ఏవండీ! నా కేదో భయంగా ఉంది. ముందు మీరు వెళ్ళి డాక్టరును పిలుచుకు రండి" అంది.

"అమ్మాయిని జాగ్రత్తగా చూస్తూ ఉండు" అంటూ రాఘవయ్య వెళ్ళి డాక్టరుని పిలుచుకు వచ్చాడు.

డాక్టర్ వచ్చి ఇంజక్షన్ చేసిన తర్వాత పావని మగతగా నిద్రలోకి జారిపోయింది, ఏదో పలవరిస్తూ.

* * * *

రోడ్డు ప్రక్కన అస్తవ్యస్తంగా పడి ఉన్న అమ్మాయిని చూసి తెలిసిన వాళ్ళు పావనిగా గుర్తించి ఇంటికి చేర్చారు. వాళ్ళద్వారా కొంతమందికి ఈ విషయం తెలిసింది. మిగిలిన వారికి ఈ వార్తను అందించటంలో వార్తా పత్రికలు తమవంతు బాధ్యతను నిర్వర్తించాయి.

ఈ విషయం తెలిసిన అరుణ వింధ్యను కూడా పిలుచుకుని పావని ఇంటికి వెళ్ళాలని బయలుదేరింది. కాని ఈ విషయం తెలిసిన అరుణ తల్లి మాత్రం- "చూడు అరుణా! ఇప్పుడు వెళ్ళితే వెళ్ళు కాని, ఇకముందు వాళ్ళింటికి వెళ్ళకు. నాన్నకు తెలిస్తే కోప్పడుతారు. పైగా అందరూ చూస్తే ఏమనుకుంటారు?" అంది.

"అమ్మా ! అదే నాకు జరిగితే ఇలా మాట్లాడేదానివా నువ్వు? ఇందులో పావని తప్పేమీ లేదని నీకూ తెలుసు కదా. ఎవరో, ఏదో అంటారని భయపడవలసిన పని లేదు. ఒక కూతురికి తల్లివై ఉండీ ఇలా మాట్లాడటం ఏమీ బాగాలేదు. సాటి ఆడదానికి కష్టంలో సాయం చేయలేకపోయినా, కనీసం సానుభూతితో అర్థం చేసుకునేందుకు ప్రయత్నించమ్మా! అంతేకాని ఆడదానికి ఆడదే శత్రువు అనే నానుడిని నిజం చేయవద్దు. నాన్నగారికి నేను నర్ది చెపుతానులే. అర్థం చేసుకుంటారు నాన్న" అని తను చెప్పవలసినది ఇంకేమీ లేదన్నట్లు వింధ్య ఇంటికి బయల్దేరింది.

వింధ్య ఇంట్లోకి అడుగుపెట్టగానే అరుణకు - "వింధ్యా ! ఎక్కడికి? పావని ఇంటికేనా బయలుదేరుతున్నావు" అంటూ వింధ్య అన్నయ్య గొంతు వినిపించి వరండాలోనే నిలబడింది వింధ్య కోసం. "అవు నన్నయ్యా" వింధ్య గొంతు విన్పించింది. "చూడు తల్లీ ! ఇప్పటికే నీకు సంబంధాలు వెతకలేక చస్తున్నాను. వాళ్ళింటికి వెళ్ళడం ఇప్పుడు కనుక అందరూ చూస్తే అలాం టమ్మాయికి స్నేహితురాలివని అందరికీ తెలుస్తుంది. ఆ వచ్చే వాళ్ళు కాస్తా వెనక్కు పోతా రింక. ఆ పైన ఇంక ఈ జన్మకు నీకు పెళ్ళి చేయడం నావల్ల కాదు" అన్నాడు.

నిన్నటి వరకు, పావని చాలా ఒద్దికైన పిల్ల. నెమ్మదిగా ఉంటుంది. నీలాగా అస్తమానం వాగదు. అమ్మాయిలంటే అలా ఉండాలి అంటూ సర్టిఫికెట్ ఇచ్చిన ఈ మనిషేనా ఈరోజు పావనిని ఇంత నీచంగా చిత్రించే మాట్లాడుతూ ఉంది అని ఆశ్చర్యపోతూ - "పోన్లే అన్నయ్యా ! నా పెళ్ళి గురించి నువ్వేం దిగులు పెట్టుకోకు. నాకు ఎలా రాసిపెట్టి ఉంటే అలాగే జరుగుతుంది" అని, "అమ్మా ! నే వెళ్ళొస్తా !" అని వంటింట్లో ఉన్న తల్లికి వినిపించేలా కేకవేసి వరండాలోకి వచ్చింది చెప్పులేసుకునేందుకు. అక్కడే నిలబడి ఉన్న అరుణను చూసి పేలవంగా ఒక నవ్వు నవ్వి "పద" అంటూ బయలుదేరింది.

ఎప్పుడూ ఏదో ఒక విషయం గురించి చర్చించుకుంటూ, దెబ్బలాడుకునే ఆ

బాబూ, మా అత్త గారి ఇల్లు ఈ వీధిలోనే
ఆమె గారిని కూడా దోచుకెళ్ళు....



ఇద్దరమ్మాయిలూ, తమ ప్రియ నేస్తానికి జరిగిన అన్యాయానికి మననంతా వ్యాకులత నిండిపోగా ఏం మాట్లాడలేక మౌనంగా పావని ఇంటికి చేరారు.

* * * *

గంట సేపటి నుంచి బస్ కోసం ఎదురుచూస్తూ నిలబడి ఉన్నాడు శేఖర్. ఇంతలో పావని వాళ్ళ ఊ రతను కనిపించి "ఏం బాబూ ! ఇంకా ఊరికి వెళ్ళలేదా? నువ్వు వెళితే ఆ అమ్మాయికి కూడా కొంచెం ధైర్యంగా ఉంటుంది నాయనా ! లేకపోతే ఏం అఘాయిత్యం చేనుకుంటుందో, ఏమో" అన్నాడు.

ఊరికి వెళ్ళాలన్న హడావుడిలో ఆ రోజు పేపర్ కూడా చదవని శేఖర్‌కు జరిగిన నంగతి తెలియక "ఏం జరిగిందండి పావనికి" అంటూ ఆత్రుతగా అడిగాడు.

"పేపర్ చూడలేదా బాబూ !" అంటూ చెప్పలేక, చెప్పలేక జరిగిన నంగతి తన నోటి ద్వారా చెప్పాల్సి వచ్చినందుకు బాధపడుతూ జరిగిన విషయం చెప్పాడు.

విషయం విన్న శేఖర్ అవాక్కయిపోయాడు., కొంచెం సేపటికి తేరుకుని, ఇంటికెళ్ళి అమ్మను కూడా తీసుకెళ్తానని చెప్పి వెను తిరిగాడు.

"ఉద్యోగం వచ్చింది కదా అని నంతోషిస్తూ ఉంటే ఇలా జరిగిందేమిటి? ఇప్పుడు పావనిని ఇక్కడకు తీసుకురావడం ఎలా కుదురుతుంది? అమ్మ ఒప్పుకుంటుందా? అందరూ ఏమనుకుంటారు? మీ ఆవిడకు ఇలా జరిగిందట కదా అంటూ వరామర్శిస్తూ వస్తే నేను ఏమని నమాధానం చెప్పాలి? అనలు లోకుల మాటలకు తట్టుకుని తనతో కలిసి ఉండగలనా? లోకం నంగతి ఎలా ఉన్న అనలు ఇంతకుముందు లాగా పావనితో కలిసి జీవించగలనా? ప్రతి నిముషం తనను చూసిన వెంటనే వాడెవడో, ఏదో చేశాడనే విషయం గుర్తుకు వస్తూ జీవితాంతం చిత్రవధ అనుభవించాలి. లోకాన్ని ఎదిరించి బ్రతికే ధైర్యమూ లేదు. ఇంత జరిగిన తర్వాత తనను దగ్గర తీసేంత హృదయమూ లేదు. పావనిని ఇక్కడకు తీసుకువచ్చి ఏదో ఉద్ధరించాలని అనుకుని అవమానాలు భరించేకంటే విడాకు లిచ్చి హాయిగా బ్రతకడం ఉత్తమం. తనను ఆదరిస్తే లోకం ముందు గొప్పవాడిగా నిలబడగలనేమో కాని మననును మభ్యపెట్టి ఆనందంగా ఉండలేను. కాని వాళ్ళకు ఈ విషయం ఎలా చెప్పాలి? నేను విడాకులు ఇస్తానంటే పావని బాధపడుతుందేమో. అయినా ఊరికెళ్ళి నావిడ స్నేహితులను చూసి గమ్మగా రాకుండా, సినిమాలు, షికార్లు అంటూ తిరగకపోతే ఏం? తను సినిమాకు వెళ్ళకుండా ఉంటే ఇలా జరిగేది కాదు కదా. చేనుకున్న వాళ్ళకు చేనుకున్నంత అని చేసిన దానికి అనుభవిస్తుంది. తనతో కాపురం చేయడం ఇంక నావల్ల కాని పని. ఎలాగోలా వాళ్ళకు ఈ విషయం చెప్పి రావాలి అని ఆలోచిస్తూ ఇల్లు చేరాడు శేఖర్. వెంటనే పేపర్ తీసి వెదకసాగాడు.

ఊరికి వెళ్తానని చెప్పి వెళ్ళిన కొడుకు వెనుదిరిగి రావడం, హడావుడిగా పేపర్ తిప్పడం చూసి "ఏరా అబ్బాయ్ ! బస్ దొరకలేదా? అలా ఉన్నావేం? మొన్నేదో పరీక్ష వ్రాశావుగా - అదిగానీ పోయిందా ఏమిటి?" అంది కామేశ్వరమ్మ.



ఏమిస్తారు?

*ఇద్దరు ఏడవ తరగతి పిల్లలు వాళ్ల నాన్నతో - నాన్నా! మేం ఫస్టు క్లాసులో పాసయితే ఏం తెస్తారు అని అడిగారు.*

*నాన్న: కలర్ టీ.వీ.*

*పిల్లలు: మరి మామూలుగా పాసయితేనో?*

*నాన్న: మన పాత టేప్ రికార్డర్ రిపేరు చేయిస్తా.*

ఎన్. లోకేశ్వర [కర్నూలు]

జరిగిన విషయం తల్లికి చెప్పి "నువ్వు బయలుదేరమ్మా. వెళ్ళి చూసివద్దాం" అన్నాడు శేఖర్.

విషయం విన్న కామేశ్వరమ్మ "అయ్యో ! అయ్యో ! ఎంత ఘోరం జరిగిందిరా తండ్రీ ! నా కొడుకు జీవితం నర్వనాశనమై పోయి"ందంటూ శోకాలు ప్రారంభించింది. అనలే ఆలోచనలతో చిరాగ్గా ఉన్న శేఖర్ "నా జీవితాని కేమీ కాలేదు. ముందు నువ్వు బయలుదేరు" అన్నాడు కోపంగా. "ఇంత జరిగాక ఆ అమ్మాయిని ఇంకా నా కోడలు అని చెప్పుకోవాలంటే నాకెంత అప్రతిష్ఠ. ఇంక దాని ముఖం చూడను. నీకు అదే కావాలనుకుంటే వెళ్ళి తెచ్చుకో. కాని ఒకటి మాత్రం గుర్తుంచుకో, అదో, నేనో ఎవరో ఒకరే ఉండాలి ఈ ఇంట్లో" అంటూ అరవడం మొదలు పెట్టింది.

"అమ్మా ! ఊరికే అరచి గోల చేయకు. కోడలు అని చెప్పేందుకు నీకే అంత బాధగా ఉంటే, భర్తనైనా నేను ఎలా భరిస్తా ననుకున్నావు? అక్కడకు వెళ్ళి, పరిస్థితి చూసి, నిదానంగానే అయినా ఖచ్చితంగా తనను ఇక ఈ ఇంటికి తీసుకురావడం కుదరదని చెప్పేసి వద్దాము. నువ్వు కూడా నా ప్రక్కన ఉంటే నాకూ కొంచెం ధైర్యంగా ఉంటుంది" అన్నాడు.

"అయినా నరే, నేను రానురా. నువ్వు వెళ్ళిరా" అని "దాని ఏడుపులు చూసి మనను మార్చుకోకు. వాళ్ళ అమ్మా నాన్న మాటలు విని బుట్టలో పడకు. అది కాకపోతే ఇంకోటి. మళ్ళీ నీకు పెళ్ళాం దొరక్కపోదు. ఆడపిల్లలకు దేశ మేమీ గొడ్డుపోలేదు" అంటూ కొడుక్కు బోధ చేసింది కామేశ్వరమ్మ.

అదే తన కూతురికి జరిగితే అని ఆమె ఆలోచించగలిగితే ఏ ఆడదాని జీవితం కన్నీళ్ళతో తెల్లవారదు, అర్ధాంతరంగా ముగిసిపోదు.


* * * *

తమ ఇంటికి వచ్చిన అరుణ, వింధ్యలను చూసి వర్ధనమ్మ నోట్లో గుడ్డ కుక్కు కుంటున్నది. పావని తండ్రి తన కంట నీరు బయటపడకుండా ఆపేందుకు వ్యర్థ ప్రయత్నం చేస్తూ ఉన్నారు.

పెద్దవా ళ్ళిద్దరినీ ఆ పరిస్థితిలో చూసి ఏమని ఓదార్చాలో తెలియక ఇద్దరూ కంటి తడి పెట్టారు.

కొంత సేపటికి తెప్పరిల్లిన వర్ధనమ్మ ఏడుపు గొంతుతో - "అమ్మా వింధ్యా, అరుణా ! దానికి మీరే ధైర్యం చెప్పాలమ్మా ! దాని పరిస్థితి చూస్తుంటే కడుపు తరుక్కుపోతోం దమ్మా ! అది ఏం అఘాయిత్యం చేనుకుంటుందో అని భయంగా ఉంది తల్లీ ! పరువు పోయిందనే వ్యధ కంటే అది మాకు దక్కదేమో అని భయంగా ఉంది. ఉదయం లేవడమే ఏడుస్తూ లేచిం దమ్మా ! తన వల్లనే మా పరువు పోయిందిట. తన బ్రతుకింక వృధాయేనని, భర్తకు ఎలా మొహం ఎలా చూపాలి అంటూ ఇంకా ఏదేదో మాట్లాడిం దమ్మా. డాక్టర్ గారు ఇంజక్షన్ చేశాక నిద్రపోయిం దమ్మా నా చిట్టితల్లి. దాని బ్రతుకు ఇలా బుగ్గిపాలు అయిపోయింది. ఏం చేయాలి" అంటూ రోదిస్తోంది ఆమె.

ఆమెను ఏమని నమాధానవరచాలో తెలియక, అంత పెద్ద వాళ్ళతో ఇలాంటి నమయాల్లో ఎలా నంభాషించాలో తెలియక కంటనీరు తుడుచుకుంటూ పావనిని చూడాలని రూములోకి వెళ్ళారు. ముఖమంతా వాడిపోయి, నీరనంగా ఉన్న పావనిని చూసి ఆ స్థితికి కారకులైన వాళ్ళు కనిపిస్తే పొడిచి చంపేయాలన్న కసి పుట్టుకొచ్చింది ఇద్దరికీ. పావని పరిస్థితి చూసైనా




వదలిపెట్టని ఆ దుర్మార్గులను ఏం చేసినా పాపం లేదనుకున్నారు. పావని అటూ ఇటూ కదలడం చూసి లేస్తుందేమో అని అక్కడే నిలబడ్డారు. ఇంతలో గేటు చప్పుడు విని ఇద్దరూ హాల్లోకి నడిచారు.

అల్లుడు రావడం చూసి రాఘవయ్య ఎదురువెళ్ళారు. వర్ధనమ్మ అల్లుడికోసం కుర్చీ తెచ్చివేసి, మంచినీళ్ళు ఇచ్చి మౌనంగా నిల్చుంది. అందరి మనస్సులు గుబులు గుబులుగా ఉండి, అంతమంది ఉన్నా ఆ ఇంట శ్మశాన నిశ్శబ్దం ఆవరించింది. నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ ముందుగా వింధ్యే - "ఇందులో పావని తప్పు ఏమీ లేదండి. ఏదో అందరం కలిసి సరదాగా సినిమాకు వెళ్ళాలనుకుని వెళ్ళామేకాని, ఇలా జరుగుతుం దనుకోలేదు. అయినా మనుష్యుల్లో ఇంత రాక్షసత్వమా ! కనీసం దాని పరిస్థితి చూసైనా కనికరించలేదు కర్కోటకులు. ఇంకా కొంత నయం అబార్షన్ లాంటిదేదైనా జరిగి ఉంటే దాని ప్రాణానికే ముప్పు వచ్చేది. ఉదయం నుండి మూసిన కన్ను తెరవలేదు. జ్వరం బాగా ఉంది. ఇది దానికి పెద్ద షాక్. మీరు కొంచెం ప్రేమగా చేరదీస్తే గానీ అది మామూలు స్థితికి రాలేదు" అంది.

అప్పటివరకు ముళ్ళమీద కూర్చునట్లు కూర్చుని అసహనంగా అటూ ఇటూ కదులుతూ వింధ్య మాటలు వింటున్న శేఖర్, చివరి వాక్యం విని వింధ్య వైపు చురుగ్గా చూస్తూ "మీరేం మాట్లాడుతున్నారో మీకు అర్థమవుతోందా? అసలు తెలివిలో ఉండే మాట్లాడుతున్నారా? మీ కళ్ళకు నేనెలా కన్పిస్తున్నాను. ఇంత జరిగాక ఇంకా తనతో కాపురం చేస్తానని ఎలా అనుకుంటున్నారు?" అన్నాడు.

"ఇవ్వు డేమైందని?" ! అన్నారు ఒకేసారి అరుణ, వింధ్య.

బరితెగించిన వాళ్ళను చూసినట్లు చూశాడు వారిద్దరిని. "చూడండి. మీ కిది చాలా చిన్న విషయం లాగా అనిపించవచ్చు. మీ దృష్టిలో శీలానికి విలువ లేకపోవచ్చు. కాని నాకు ఆడదాని శీలం మీద చాలా నిశ్చితాభిప్రాయా లున్నాయి. ఆడదానికి శీలమే ప్రధానం. అదిలేని ఆడది




బతికి ఉన్నా జీవచ్ఛవమే. ఆడదానికి అయిదోతనం కంటే కూడా మానమే ప్రధానమని నమ్మేవాణ్ణి నేను. అలాంటి నేను పావనితో ఇకపై జీవించడం కల్ల" అంటూ ఇంకా ఏదో అనబోతూ ఉండగా....

"ఆగండాగండి ! అసలు మీ ఉద్దేశ్యంలో శీలం అంటే ఏమిటో తెలుసుకోవచ్చా?" అది వ్యంగ్యంగా అరుణ.

ఆ వ్యంగ్యానికి కోపం వచ్చినా తమాయించుకుని, "చూడండి మిస్ అరుణ గారూ ! ఏ భర్తా తన భార్యను పరాయి మగవాడు తాకడం సహించడు. అలాంటిది వేరే ఎవరో అనుభవించిన తర్వాత మళ్ళీ దాన్ని ఏలుకునే ఖర్మ నాకేం పట్టలేదు. ఎంగిలాకుకు ఆరాటపడాల్సిన దుస్థితికి నేనింకా దిగజారలేదు. అయినా ఆ మైలపడ్డ శరీరంతో తగుదునమ్మా అని ఆమె బ్రతకా లనుకోవటమే తప్పు" అన్నాడు.

ఇదంతా వింటున్న వింధ్య కోపం పట్టలేక "చూడండి శేఖర్ గారు ! ఇందాకటి నుంచి శీలం, శీలం అంటూ ఒకటే ఊదరగొడుతున్నారు. శీలం పోయిందని చీదరించుకుంటున్నారు. శీలం పోవడమంటే కేవలం భర్తకాక పరాయి మగవా డెవడైనా ఆమెను అనుభవించడమే అనుకుంటే అది చాలా తప్పు. ఆడదాని కిష్టం లేకుండా భర్తైనా సరే ఆమెను అనుభవిస్తే అది మానభంగం క్రిందే లెక్కవుతుంది. ఒకవేళ ఏ ఆడదైనా భర్తతో ఉంటూ కూడా వేరేవాడిని మనసులోనైనా సరే కోరుకుంటే ఆమె పతిత, కులట అవుతుందే కానీ, ఏ తప్పూ చేయకుండా ఎవరో చేసిన అఘాయిత్యానికి బలైపోతే ఆమెను నిందించడం న్యాయం కాదు. జరగకూడదని జరిగింది. కాదనను. కాని ఇందులో పావని తప్పు ఏముంది? తనేమీ కావాలని చేసింది కాదుకదా. చదువుకున్న మీరు కూడా ఇలా ఆలోచించడం సబబు కాదు, సభ్యత కాదు. మీలో సగభాగంగా, మీ జీవిత సహచరిణిగా మీరే సర్వస్వం అనుకున్న మనిషిని గురించి ఇంత నీచంగా ఎలా మాట్లాడగలుగుతున్నారు? నాతి చరామి అంటూ వేదమంత్రాలు పఠించి, ఏడడుగులు నడిచింది ఇందుకేనా? తప్పు చేయకపోయినా శిక్ష అనుభవించాలని శాసిస్తున్నారు. బ్రతికేందుకు వీలు లేదంటున్నారు. అసలు చావమని చెప్పే అధికారం మీకేం ఉంది?" అంది ఆవేశంగా.

"ఏమండోయ్ వింధ్య గారూ ! నేనేమీ మీ స్కూల్‌లో పిల్లవాడిని కాను. ఏదో ఒకటి చెప్పి నన్ను మభ్యపుచ్చా లనుకోవడం వృథా ప్రయాసే అవుతుంది మీకు. నేను మీ హితబోధలు వినడానికి రాలేదు" అంటూ కనీసం పావనిని చూడనైనా చూడకుండా వెళ్ళిపోయేందుకు లేచి నిల్చున్నాడు.

అంతవరకు మౌనంగా వాళ్ళ సంభాషణ వింటున్న రాఘవయ్య గారు "చూడు బాబూ ! నే చెప్పేది విను" అన్నాడు ప్రాధేయ పూర్వకంగా.

"మీరేం చెప్పినా నే నిక వినను. విడాకులకు అప్లికేషన్ పంపిస్తాను. సంతకాలు పెట్టించి, పంపండి" అంటూ విసవిసా నడిచి వెళ్ళిపోయాడు.

* * * *

నిద్ర లేచిన పావని భర్తకు వింధ్య, అరుణలకు జరిగిన సంభాషణ అంతా విన్నది. 'నువ్వే నా ప్రాణం, నా లోకం, నీవు లేనిదే బ్రతకలేనన్న తన భర్తేనా ఇలా మాట్లాడింది. అంతగా ప్రేమించిన వాడు ఇంత నిర్దాక్షిణ్యంగా వదిలి ఎలా వెళ్ళగలిగాడు? జరిగిన దానిలో నా తప్పేమీ లేదని ఆయనకు మాత్రం తెలియదా. ఇన్నిరోజుల దాంపత్యంలో ఇంతేనా ఆయన న న్నర్థం చేసుకుంది? ఎంత తేలిగ్గా చెప్పారు చచ్చిపొమ్మని. అసలు నే నెందుకు చావాలి? తప్పు చేసింది నేనా? కావాలని నేనేమి చెయ్యలేదే? తప్పు చేసిన వాళ్ళు మాత్రం తప్పించుకున్నారు. శిక్షమాత్రం నేను అనుభవించాలా? ఇదేం న్యాయం? శీలం, పవిత్రత అంటూ కట్టుబాట్లన్నీ స్త్రీలకే విధించింది ఈ సంఘం. మగవాళ్ళకు ఏమీ అడ్డురావు. అవునులే ఈ సంప్రదాయాలను రచించిన వాడు కూడా మగవాడే కదా. సదా మగవాడి ఉన్నతిని కాంక్షించే ఆడదాని విజ్ఞానాన్ని కేవలం వంటింటికే పరిమితం చేసి, కూపస్థ మండూకంలా అజ్ఞానంలో ఉంచేట్లు చేశాడు.

సశేషం

